## మంత్రి లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** రాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యయనంతోరాజకీయ విప్లవం సృష్టించిన "యువగళం పాదయాత్ర చేపట్టి 3 సంవత్సరాలు " పూర్తయిన సందర్భంగా మంగళగిరి కేంద్ర కార్యాలయంలో నారా లోకేష్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

## మంత్రి లోకేష్ ను కలిసిన పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్



**క్రైంకౌంటర్ కోటేశ్వరావు పల్నాడు జిల్లా :** మంగళగిరి కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వర్క్ షాప్ లో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తో పాల్గొన్నారు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు మైనార్టీ మహిళా నేత పెదకూరపాడు మండలం పెదకూరపాడు గ్రామానికి చెందిన షేక్ ముంతాజ్ ఇటీవల ఆమెను తెలుగుదేశం పార్టీ అధిష్టానం చంద్రబాబు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించారు ఈ సందర్భంగా ఆమె లోకేష్ తో పల్నాడు జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలియజేశారు లోకేష్ ఆమెను అభినందించారు

## మరచిపోలేని మనిషి స్వర్గీయ వెలగల




**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 27.** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం పూర్వపు పెద్దలు కీర్తి శేషులు వెలగల సత్యనారాయణ రెడ్డి వారి వర్ధంతి సందర్భంగా వారి కుమారులు శ్రీనివాస రెడ్డి, కృష్ణా రెడ్డి లు ఈ రోజు మంగళవారం బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు. ఈ అన్నదానంలో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని స్వర్గీయ సత్యనారాయణ రెడ్డి ఆత్మ శాంతి కోసం ప్రార్ధన చేశారు.

జీవించిన కాలంలో గ్రామ పెద్దగా ఎన్నో గ్రామ సమస్య లను తనదైన శైలిలో సాధిస్తూ గ్రామ శ్రేయస్సు కోసం ఎంతో శ్రమించిన స్వర్గీయ సత్యనారాయణ రెడ్డి పరమపధించి 15సంవత్సరములు గడచినా అయన ఇంకా జీవించి తమతో ఉన్నట్లే ఉంది అని గ్రామస్తులు అంటున్నారు.

ఇప్పటికి కెనాల్ రోడ్డు లోని నీలాటి రేవు లోని కాటన్ దొర విగ్రహం చూసినప్పుడల్లా రైతులు స్వర్గీయ సత్యనారాయణ రెడ్డి గుర్తు వస్తూనే ఉంటారని అంటారు.

ఆదర్శవంతమైన జీవితం గడపిన స్వర్గీయ సత్యనారాయణ రెడ్డి జీవితం ఎందరికో ఆదర్శం అని కె అర్ కె ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలుపుతూ అయన ఆత్మ శాంతి కోసం శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అయన సేవలు బలభద్రపురం ప్రజలు ఎప్పటికి గుర్తు పెట్టుకొంటారని అయన తెలిపారు.

## పుట్టిన ఊరును, చదువుకున్న స్కూలును మర్చిపోకూడదు శివ కోటేశ్వరరావు, భాను





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** కన్నతల్లిని,పుట్టిన ఊరును , చదువుకున్న స్కూల్ ను, మర్చిపోకూడదని ప్రాఫిట్ షా కంపెనీ అధినేత శివ కోటేశ్వరరావు ఎన్నారై భాను ప్రకాష్ మంగళవారం అన్నారు . పెదకూరపాడు ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని మాట్లాడారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవి రమణ ఆధ్వర్యంలో పెదకూరపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు . 1986 , 87 , సంవత్సరాల పూర్వ విద్యార్థులు ప్రాఫిట్ షా కంపెనీ అధినేత శివ కోటేశ్వరరావు, డాక్టర్ రత్తయ్య, విశిష్ట అతిథి వజీర్ ఖాన్, పాల్గొన్నారు . వారు ఇప్పుడు 55, 60, 65 సంవత్సరాలు దాటుకొని వివిధ హోదాల్లో రాణిస్తున్నారు . పూర్వం వారు స్కూల్లో చదువుకున్న పరిస్థితులను ముఖ్య అతిథులు విద్యార్థులకు చక్కగా వివరించారు . వక్తలు పూర్వ విద్యార్థులు ఎంత పేదరికం నుండి ఉన్నత స్థితికి వెళ్ళామొ విద్యార్థులకు తెలియజేశారు . విద్యార్థులు కూడా బాగా చదివి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని సమాజానికి సహాయం అందించడమే కాకుండా దేశానికి కూడా వెన్నెముకలాగ నిలవాలని వారు తెలిపారు . ప్రముఖ విద్యావేత్త మాగులూరి ఫౌండేషన్ అధినేత ఎన్నారై మాగులూరి భానుప్రకాష్ కూడా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామీణ అభివృద్ధి విద్యార్థుల చదువుల భవిష్యత్తు అనే అంశంపై ప్రసంగించారు ఆయన ఎలా చదువుకున్నారు విద్యార్థులకు తెలియజేశారు . మరియు సర్పంచ్ గుడిపూడి రాజు, మండల విద్యాశాఖ అధికారి తాడిశెట్టి సత్యనారాయణ, 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ ఏటుకూరి రత్నకుమార్,75 తాళ్లూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, తెదేపా జిల్లా పార్టీ మాజీ నాయకులు అర్తిమల్ల రమేష్ , ఏటుకూరి బ్రహ్మయ్య, గల్లా బాబురావు, రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల శాఖ బోర్డు డైరెక్టర్ గుడిపూడి చిన్నరాజు, ఇంకా విశిష్ట అతిథులు పలువురు ఉపాధ్యాయులు మహిళలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు విద్యార్థుల చేత ఏర్పాటు చేయబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి

# రోడ్డు ప్రమాదాలు నియంత్రించడం...

## ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యం





**రోడ్డు సేఫ్టీ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**పెద్దవడుగూరు జనవరి 27 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** పెద్దవడుగూరు, ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా చేపట్టిన ఈకార్యక్రమం జిల్లాలో ఈనెల 31 వరకు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేశారు. రోడ్డు సేఫ్టీ మిషన్ లో భాగంగా వివిధ రూపాలలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు ప్రమాద రహిత అనంతపురం కోసం ప్రజల్లో అవగాహన తీసుకురావడం. ఆచరించేలా కృషి చేయడమే లక్ష్యంగా ఎంచుకుందాం పోలీసులతో పాటు మిగితా సంబంధిత ప్రభుత్వ విభాగాలు, ఎన్జీవోలు, ఎన్ సి సి, స్కూల్స్ , కాలేజీలు, అంబులెన్స్ యజమానులు, పెట్రోల్ బంకుల నిర్వాహకులు షాపింగ్ మాల్స్, డ్రైవింగ్ స్కూల్స్ , వెహికల్ షో రూంలు, లోకల్ బాడీస్ , ట్రామా విభాగం, మీడియా, యూత్ వలంటీర్లు, బ్యుజినెస్ ఎస్టాబ్లిష్మెంట్స్ ,ఏపీఎస్ ఆర్టీసీ, తదితర విభాగాల అధికారులకు రోడ్డు సేఫ్టీ మిషన్ లో భాగంగా ఎవరెవరు ఏమి చేయాలో అవగాహన చేసిన పోలీసులు 37 వ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఈ రోడ్డు సేఫ్టీ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈరోజు నుండీ 5 రోజుల పాటు జిల్లాలో రోడ్డు సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నాం. జిల్లా పరిధిలోని అన్ని రహదారులపై 34 బ్లాక్ స్పాట్స్ ... 27 యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలు ఉన్నాయి. గత మూడేళ్లలో ప్రమాదాలు చూస్తే 2025 లో బాగా తగ్గినప్పటికి చాలా మంది చనిపోయారు. క్షతగాత్రులుగా మిగిలారు. హెల్మెట్ / సీట్ బెల్టు వేసుకోకపోవడం, ఓవర్ స్పీడ్ , డ్రంకన్ డ్రైవ్ , రాంగ్ సైడ్ డ్రైవ్ , రాంగ్ పార్కింగ్ , మొబైల్ ఫోన్ డ్రైవింగ్, ప్రమాదాలకు కారణాలుగా గుర్తించడం జరిగింది. ఎక్కువ ప్రమాదాలు మధ్యహ్నం 3 నుం డ

## అమరావతి రైతులకు తుది విడత ప్లాట్ల కేటాయింపు

**అమరావతి, జనవరి 27:** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు జనవరి 29న మలివిడత ప్లాట్ల కేటాయింపు జరుగనుంది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు ఈ-లాటరీ విధానం ద్వారా ప్లాట్లు కేటాయించనున్నారు. నిబంధనల ప్రకారం.. పూర్తి పారదర్శకంగా ఈ-లాటరీ పద్ధతిలో ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. అయితే ముందుగా ఈ నెల 28న లాటరీ నిర్వహించాలని ప్రణాళిక ఉండగా.. దానిని 29వ తేదీకి వాయిదా వేశారు సీఆర్డీఏ అధికారులు.

